31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 05 మే 2026 పేజీలు : 8

## ఫోర్త్ సిటీ కాదు... రైతుల కడుపు నింపండి..

- ◆వడ్లు కొనకుండా అన్నదాతను ఏడిపిస్తారా...?
- ◆బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 4 : మీ ఫోర్త్ సిటీ ఎక్కడికి పారిపోదు ... కానీ కల్లాల్లో వడ్లు తడిసిపోతే రైతు బతుకు ఊడిపోతుందని, ముందు రైతుల సమస్యలపై సీఎం రేవంత్రెడ్డి దృష్టి సారించాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. కొడిమ్యాల మండలం పూడూరు చౌరస్తాలో సోమవారం వడ్లు కొనుగోలు చేయాలని రైతులు చేపట్టిన ధర్నాకు జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన వడ్లను కొనే దిక్కులేని ప్రభుత్వం, మెగా

2లో

## జగిత్యాల ధ్యానం నిల్వలకు సిరిసిల్ల గోదాములను కేటాయించాలి

- ◆ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అడ్లూరి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 4 : జగిత్యాల జిల్లాలో రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆఫరల్ పార్కులో ఉన్న గోదాములను కేటాయించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో ఆకాల వర్షాలు, ధాన్యం కొనుగోళ్ల పై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం సుమారుగా మూడున్నర లక్షల మెట్రిక్ టన్నులు జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లులో నిలిచిపోయిందని తెలిపారు. ఈ రబీ సీజన్‌లో జిల్లాలో 3 లక్షల ఎకరాల వరి సాగుచేశారని సుమారు 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా ఉందని మంత్రి వివరించారు. ప్రస్తుతం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం నిలువ చేయడానికి రైస్ మిల్లులో స్థలం లేక తూకం వేసిన ధాన్యం లారీలు మిల్లుల వద్ద వేచి ఉంటున్నాయని మంత్రి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అఫరాల్ పార్కులో ఉన్న గోదాముల్లో జగిత్యాల జిల్లా ధాన్యం నిల్వ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## గేమ్ ఛేంజర్ కాదు....తెలంగాణ లూటర్

- ◆రేవంత్ తీరు ఇంట్లో ఈగల మోత...బయట పల్లకీ మోత
- ◆3 రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ త్రిమూర్తుల విజయం
- ◆దేశమంతా కాషాయ గాలి వీస్తోంది
- ◆కరీంనగర్ లో రేవంత్, కేటీఆర్ లపై విరుచుకుపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 4 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదని, తెలంగాణ లూటర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళ ఎన్నికల్లో ఖర్చుచేశారని మండిపడ్డారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... తమిళనాడు,పుదుచ్చేరి,అసోం రాష్ట్రాల్లోనూ ప్రచారం చేశారు కదా? అక్కడెందుకు గెలవలేదు?అని ప్రశ్నించారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా?అని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలవడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్ ఇది త్రిమూర్తుల (మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్) విజయమని అభివర్ణించారు. కాందిశీకుల భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, త్వరలో ఆధారాలను బయటపెడతానంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. "కేటీఆర్... 48 గంటలు టైమిస్తున్నా. నువ్వు మనిషివైతే ఆధారాలను బయట పెట్టు. లేకుంటే నువ్వు చీమకంటే హీనమైన వాడివని ఊరూవాడా ప్రచారం చేస్తా. నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయబోను" అని సవాల్ విసిరారు. కేటీఆర్ కు దమ్ముంటే... బండి సంజయ్,కేటీఆర్ ఆస్తులపై విచారణ జరిపించేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై స్పందించారు.

**ఏమన్నారంటే....** 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ కూటమి అస్సాం, బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించడం సంతోషం. బీజేపీ సైద్ధాంతిక విజయమిది. అభివృద్ధి, జాతీయవాదానికి ఓటేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు. మోదీపట్ల ప్రజల నమ్మకం మరింత పెరిగిందన డానికి ఫలితాలే నిదర్శనం. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లేశారు. మోదీ,అమిత్ షా,నితిన్ త్రిమూర్తులు. ఇది త్రిమూర్తుల విజయం. 3రాష్ట్రాల విజయం బీజేపీ కార్యకర్తలందరికీ స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యానికి ఈ ఫలితాలు దోహదం. అస్సాంలో

2లో

## యూపీ, బీహార్ తరహాలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

- ◆దొంగతనం జరిగి రెండు రోజులైన ఇప్పటివరకు నిందితులను ఎందుకు పట్టుకోలేక పోయారు
- ◆రెండున్నర సంవత్సరాల లో కాంగ్రెస్‌చేసింది ఏమిటి
- ◆పీఎంజే జ్యువెలరీ దొంగతనం.. కాల్పుల ఘటనలో బాధితులను పరామర్శించి ఓదార్చిన మాజీ మంత్రి కేటీఆర్



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 4 : కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్ లో పీఎంజే జ్యువెలరీలో పట్ట పగలే తుపాకులతో చొరబడి,సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి దోపిడీకి పాల్పడడం తీవ్ర ఆందోళనకరమని, 32 గంటలయినా దుండగులను పోలీసులు పట్టుకునే పరిస్థితి లేదంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత అధ్వానంగా ఉన్నాయో అద్దం పడుతున్నదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పట్టణంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పీఎంజే ఉద్యోగులను పరామర్శించి ఓదార్చారు. జ్యోతినగర్‌లోని దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. కాల్పులు జరిగిన అంశాన్ని

2లో

## నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం

- ◆భూసార పరీక్షలు చేయించాలి
- ◆సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలి
- ◆రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సేవలు వినియోగించుకోవాలి
- ◆జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 04 : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా నేలల సంరక్షణ.. ఎరువుల యాజమాన్యం.. ప్రకృతి వ్యవసాయం, సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం సాగులో నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్స వాల సందర్భంగా నేలల సంరక్షణ.. ఎరువుల యాజమాన్యం.. ప్రకృతి వ్యవసాయం, సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు పైతంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,సహకారశాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. నేలల సంరక్షణ పై ప్రతిజ్ఞ చేశారు. సన్న వడ్లు,ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు,ఎరువుల వినియోగం, దిగుబడి,సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వ బోనస్ తదితర అంశాలపై వివరించారు. ఈ

2లో

## చల్లూరులో అగ్నిప్రతిష్ఠ,యాగశాల ప్రవేశం

**చురకలు విలేఖరి వీణవంక మే 04 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి సమేత నాభిశిల(బొడ్రాయి), శ్రీపోచమ్మ తల్లి, నవగ్రహ,నాగదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సోమవారం వేద పండితుల మంత్రోత్సవాల మంత్రోత్సవాల నడుమ అగ్నిప్రతిష్ఠ, యాగశాల ప్రవేశం, మహాచండీయాగం,దేవదామూర్తులకు జలాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## కేటీఆర్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి "బిజీలి"



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 04 :** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామపంచాయతీ రెండవ వార్డు మెంబర్ బిజిలి దేవయ్య బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. తెలంగాణ భవన్లో మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు బాపు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో బిజిలి దేవయ్య జాయిన్ కావడంతో కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించగా రవీందర్‌రావు ఆబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అద్యక్షులు కమ్మరి రాజారాం,సముద్ర లింగాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లి మహేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## యూపీ, బీహార్ తరహాలో ....

**మొదటి పేజీ తరువాయి...** అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపై నిప్పులు చెరిగారు. శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన రాష్ట్ర హోంశాఖ, ముఖ్యమంత్రి చేతిలోనే ఉన్నది. మరి ఆయన ఏం చేస్తున్నట్టు? ఆయన కింద పని చేస్తున్న పోలీసులు ఏం చేస్తున్నట్టని ప్రశ్నించారు. దొంగతనం చేసిన దొంగలు చంచల్ కూడా జైల్లో ముఖ్యమంత్రి దోస్తుల అందుకే వారిని పట్టుకోవడంలో ఆలస్యం చేస్తున్నారా అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పాలనలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను తలదన్ని వ్యవసాయంలో దేశంలోనే నంబర్ 1 గా తెలంగాణ నిలిచిందన్నారు. కానీ రేవంత్ హయాంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లను తలదన్ని నేరాలలో తెలంగాణ నంబర్ 1 గా నిలిచే ఒక దౌర్భాగ్యపు పరిస్థితి దాపురించిందన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ లను నాయకులను పోలీసులు వేధించడం ఎక్కువైందని వారిని అక్రమ కేసులు బనాయించి జైల్లో వేయడం తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతి ఏమీ లేదని మండిపడ్డారు. మాజీ మంత్రి కేటీఆర్ వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ టి. జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డా. సంజయ్, మాజీ మేయర్ రవీందర్ సింగ్ తదితర నాయకులు ఉన్నారు.

## ఫోర్త్ సిటీ కాదు... రైతుల కడుపు నింపండి..

**మొదటి పేజీ తరువాయి...** ప్రాజెక్టుల పేరుతో గాలిమేడలు కడుతోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. వెంటనే తూకం మొదలు పెట్టి వడ్లు కొనాలని, లేకపోతే రైతు ఆగ్రహం చవిచూస్తారని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనకుండా రైతులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు కన్నీళ్లు కనిపించడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు దాటినా రైతులకు ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. వర్షాకాలం ముంచుకొస్తుండటం తో కల్లాల్లోని ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కరీంనగర్ జగిత్యాల రహదారిపై ధర్నా చేపట్టడంతో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్థంభించిపోయింది. దీంతో మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల, జగిత్యాల రూరల్ ఎస్సైలు సందీప్, ఉమా సాగర్ లు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని బలవంతంగా జీవన్ రెడ్డితో పాటు రైతులు, నాయకులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు. ఈ రైతుల ధర్నాలో పూడూర్, పోతారం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు అబ్బిడి లక్ష్మారెడ్డి, అయిల్నేని సాగర్ రావు, కొడిమ్యాల మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్ కాదు...తెలంగాణ లూటర్

**మొదటి పేజీ తరువాయి...** ఆత్మ గౌరవం గెలిచింది. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషికి నిలువెత్తు నిదర్శనం. హిమంత బిశ్వశర్మపై కాంగ్రెస్ విష ప్రచారం చేసినా కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి గతంకంటే ఎక్కువ సీట్లతో అధికారం చేపట్టబోతోంది. బెంగాల్ లో 200 సీట్లకుపైగా ఆధిక్యంలో బీజేపీ కొనసాగుతుండటం సంతోషం. బంగ్లాదేశ్ నుండి వచ్చిన చొరబాటు దారులతో గెలవాలని టీఎంసీ చూసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేశారు. వాళ్ల ఇండ్లను ధ్వంసం చేశారు. కేంద్ర హోంమంత్రిని గూండా అని దుష్ప్రచారం చేశారు. టీఎంసీ ఎన్ని అరాచకాలు చేసినా దాడులను ఎదుర్కొని పోరాడిన బీజేపీ కార్యకర్తల త్యాగాలు ఫలించాయి. రాష్ట్రపతి, ప్రధానిని అవమానించిన టీఎంసీని అక్కడి ప్రజలు చీత్కరించారు. జై బంగ్లా,జై శ్రీరాం నినాదాలు ఫలించాయి. అందరి అంచనాలు తారుమారు చేస్తూ హిందూ ఓటు బ్యాంకు ఏకమై బీజేపీని గెలిపించాయి. తమిళనాడు ఎన్నికల్లో గెలిచేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ దేశాన్ని చీల్చే కుట్రలు చేశారు. స్టాలిన్, రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా అక్కడి ప్రజలు చెంప చెళ్లుమన్పించారు. చివరకు స్టాలిన్ పోటీ చేసిన చోట కూడా ఓడించారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయింది. దేశాన్ని విభజించాల నుకుంటే ఏ విధంగా గుణపాఠం చెబుతారో తమిళనాడు ప్రజలు నిరూపించారు. కేరళలో కాంగ్రెస్ గెలిచినా ఇండీ కూటమి నిలువునా చీలిపోయింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క రాష్ట్రం గెలిచినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ అవుతారా?. తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాంలో కూడా ప్రచారం చేశారు కదా? అక్కడ ఓడిపోయింది కదా?. ఏ సినిమా అయినా హిట్ అయితే ఐటమ్ సాంగ్ చేసినోళ్లు నావల్లే అనుకున్నట్లుంది. కేరళలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే సహా 40 మంది స్టార్ క్యాంపెయిన్ చేశారు. రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదు... తెలంగాణ లూటర్. తెలంగాణ సొమ్మును దోచుకుపోయి కేరళలో ఖర్చు చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇప్పటి వరకు 99 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు గుర్తించడం లేదు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏమైంది?. ఇంట్లో ఈగల మోత...బయట పల్లకీ మోత అన్నట్లుంది రేవంత్ రెడ్డి వ్యవహారం. తెలంగాణలో 6 గ్యారంటీల అమలుకు దిక్కులేదు కానీ ఇక్కడ ప్రజల సొమ్ము తీసుకుపోయి కేరళలో ఖర్చు చేస్తున్నారు. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే చేశారు. కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ కు పడుతుంది. దేశంలో కాషాయ గాలీ వీస్తోంది. అసోం నుండి బెంగాల్ కు కాషాయ గాలి వీచింది. బెంగాల్ నుండి తెలంగాణకు కాషాయ గాలి వీచడం ఖాయం. తెలంగాణలో కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయం. ఈనెల 10న మోదీ సభను విజయవంతం చేయండి. ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి తెలంగాణకు పీఎం వస్తున్నరు. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలన్నది కేసీఆర్. అదే జరిగే హరీష్‌రావు ఊరుకుంటారా? . ఇప్పటికే కూతురు బయటకొచ్చి పార్టీ పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో మనుగడ ఉంటుందా? ఉండదా? అనేది ప్రశ్నార్థకమే. నేను రేవంత్ రెడ్డిని విమర్శించడం లేదని కేటీఆర్ చెప్పడం జోక్. కాందిశీకుల భూముల వ్యవహారంపై నాపై ఆరోపణలు చేస్తున్న కేటీఆర్ నిజంగా మనిషి పుట్టుక పుడితే.. ఆ ఆధారాలను బయటపెట్టాలి. 48 గంటలు టైమిస్తున్నా... ఆ వ్యవహారాన్ని బయటపెట్టాలి. లేకపోతే చీమకంటే హీనమైన బతుకు కేటీఆర్ ది అని ఊరూవాడా ప్రచారం చేస్తా. కేటీఆర్ బతుకే తుచ్ఛం. కేటీఆర్ కు దమ్ముంటే... ఇద్దరి ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా?. కాందిశీకుల భూముల వ్యవహారంలో నేను అవినీతికి పాల్పడ్డట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా. లేనిపక్షంలో కేటీఆర్ బతుకును బజారుకీడుస్తా. డ్రగ్స్ తీసుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారేమో. కేటీఆర్...ఫాల్తు రాజకీయాలు మానుకో. పక్కా ఆధారాలుంటే బయటపెట్టు. నాపై ఆధారాలను చూపకపోతే నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయం. రేవంత్, కేటీఆర్ ముమ్మాటికీ దోస్తులే. అందుకే డ్రగ్స్, కాళేశ్వరం,విద్యుత్ కొనుగోళ్లు, ఈఫార్ములా సహా అన్నీ స్కాంలను అటకెక్కించారు. మీ ఇద్దరి చీకటి దోస్తీ వ్యవహారాలను త్వరలో నేనే బయటపెడతా.

## నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం

**మొదటి పేజీ తరువాయి...** సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. అరైవ్.. అలైవ్ కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. పోషకాహారం, ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు. ఈ నెల 04 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలలు అన్ని ఒకే పోషకాలతో ఉండవని పేర్కొన్నారు. ఒక్కో నేలలో ఒక్కో విధమైన పోషకాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని, దీంతో భూసార వివరాలు వస్తాయని తెలిపారు. దానికి అనుగుణంగా నేలలో ఏ పంట వేయాలి.. ఏ ఏ ఎరువులు, పురుగు మందులు ఎంత మోతాదులో వినియోగించాలో తెలుస్తుందని వెల్లడించారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడటంతో నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడిన పంట ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**సన్నవడ్లు సాగు చేయాలి**

రేషన్ దుకాణాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అందరూ సన్న బియ్యం వినియోగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు బోనస్ అందిస్తుందని వివరించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్, డీపీఓ షర్ఫుద్దీన్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని మహిళా పొదుపు సహకార సంఘం మొదటి వార్షిక మహాసభ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 04 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్‌లో సోమవారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ భవాని మహిళా పొదుపు సహకార సంఘ మొదటి వార్షిక మహాసభ అధ్యక్షులు చౌదరి దేవేంద్ర గారి అధ్యక్షన సంఘ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు చదివి వినిపించిన తర్వాత సంఘ సభ్యులందరూ ఆమోధం తెలియ జేయడం జరిగింది. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ మన పొదుపు సంఘం సంఘం 25 మార్చి2025 రోజున 125 మంది సభ్యులతో ప్రారంభమైన సంఘం ఈ ఆర్థిక సంవత్సరంలో 314 మంది సభ్యులు ఐదు లక్షల నిధులతో ఆర్థిక కార్యక్రమాలు నిర్వహించుచున్నది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం తర్వాత పాలకవర్గఎన్నిక నిర్వహించడం జరిగింది,అధ్యక్షులుగా చౌదరి దేవేంద్ర ఉపాధ్యక్షులుగా సిరిసిల్ల స్వప్నను సంఘ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ వార్షిక మాసభలో ముఖ్యఅతిథిగా పోరండ్ల సమితి అధ్యక్షులు తోడెంగ రజిత,ఘనకులు చింతల విజయలక్ష్మి,బొజ్జ శ్రీలత, గట్టుదుద్దేన పల్లి -1 అధ్యక్షులు మడ్డీ రజిత , గట్టు దుద్దెనపల్లి -2 సంఘ అధ్యక్షులు పిట్టల లత, శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘ అధ్యక్షులు చౌదరి పరుశురాములు, సంఘ పాలకవర్గం , గుడిపాటి సరోజ, సింగం సాగరిక, పుట్ట పద్మ, బుర్ర రాణి , పంబాల స్వప్న, వేల్పుల మౌనిక, ఆగు నూరి స్వప్న, పల్లె కవిత, పంబాల సరిత, ఓల్లే శ్రీలత , సంఘ గనకలు సిరిసిల్ల రేణుక మరియు గౌరవ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 4:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపుకలెక్టర్ల తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా లోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజా వాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాల న్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి 76 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జనాభా లెక్కల-స్వీయ గణన-2027 పై జిల్లాస్థాయి అధికారులకు ప్రతి ఉన్నతాధికారి తమ కిందిస్థాయి ఉద్యోగుల వరకు అందరు సెల్ఫ్ ఏన్యుమేరేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి.రాజాగౌడ్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ శాఖ ఎడిఈ రమేష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (04) :** సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల తో అదిక దిగుబడి వస్తుదని జగిత్యాల జిల్లా కోరుట్ల వ్యవసాయ శాఖ ఎడిఈ రమేష్ అన్నారు. సోమ వారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం, గోధుర్, వర్షకొండ, వేములకుర్తి రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రైతులకి నేల ఆరోగ్యం యాజమాన్యం,సాయిల్ హెల్త్ కార్డ్ ఉపయోగాలు,మట్టి నమూనా సేకరించే విధానం,నేల ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపైన అవగహనజీవన ఎరువులు ,పచ్చిరొట్ట ఎరువుల వాడకం,నానో యూరియా,నానో డిఎపి పైన అవగా హన అంశాలపైన కోరుట్ల ఎడిఎ రమేష్ అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో డిమాండ్ కలిగిన బి పి టి 5204, తెలంగాణ సోనా, హెచ్ ఎం టీ సోనా, జైశ్రీరామ్, కె ఎన్ ఎం 1638, జె జి యల్ 1798,సిద్ధి వంటి సన్న రకాలు సాగు చేయాలి అని పంట కి అవసరమైన 16 రకాల పోషకాలు పైన అవగహన, యూరియా అప్ లో యూరియా బుకింగ్ పైన అవగహన,వరి పంట అవశేషాల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు.అనంతరం సాయిల్ హెల్త్ కార్డులు పలువురు రైతులకి సర్పంచ్‌లు బండి రాజేష్, బద్దం గోపి,భాస్కర్ రెడ్డి,తరి రామా నుజం,పోనాకంటి వెంకట్‌లు అంద చేశారు.ఈకార్యక్రమంలోఉప సర్పంచ్‌లు నాంపల్లి రమేష్,రాపెల్లి మహేష్,ఓంకార్ లక్ష్మాన్,బర్మా మల్లయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర శ్రీనివాస్,ఎఇఓ లు వినోద్, సాగర్, సాయిక్రుప,రవళిక,హెచ్ ఈ ఓ శ్రీలత ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 04 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్, చెగ్యాం రైతువేదికలలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిద్వారా రైతులకు శాస్త్రవేత్త లు పలు వ్యవసాయ పద్ధతుల పై అవగాహన కల్పించారు. పొలాస వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త రామక్రిష్ణ మాట్లాడు తూ తక్కువ యూరియా వాడకం,పంటల మార్పిడి ,సేంద్రీయ వ్యవసాయం, పచ్చిరొట్ట పంటల సాగు,రసాయన మందులుఎలా వాడాలో,సమగ్ర సస్యరక్షణ చర్యలు వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పిం చారు. 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ నేల ఆరోగ్యం,మట్టి పరీక్షప్రత్యేకతరసాయనమందు ల వాడకం,మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నవరిరకాల బిపిటి 5204,ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం1638,జెజిఎల్ 1798 జై శ్రీరామ్ ఎచ్ఎంటి వంగడాల సాగు,వ్యవసాయ శాఖద్వారా అమల వుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ గొల్ల తిరుపతి, రాజక్క పల్లి సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం, స్థంభంపల్లి సర్పంచ్ రాజయ్య, కుమ్మరి పల్లె సర్పంచ్ఆమని,కప్పరావు పేట సర్పంచ్ పోచయ్య,బీరుసాని సర్పంచ్ శరణ్య,కోటిలింగాల సర్పంచ్ కోటయ్య, చెగ్యామ్సర్పంచ్ మల్లేశ్వరి,తాళ్ళకొత్తపే ట సర్పంచ్సుధాకర్,ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు ప్రతాప్ రావు, ప్రజాప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారులు స్రవంతి,వంశీ కుమార్, ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# ముంబై రాజాగృహం వద్ద బ్లూ ఆర్మీ ఆవిర్భావ కరపత్రం ఆవిష్కరణ

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (04) :** ఉత్తర తెలంగాణ గడ్డ పై బ్లూ ఆర్మీ అనే బహుజన సైద్ధాంతిక, ఉద్యమ మిలిటెంట్ సంస్థ స్థాపన కానుంది. ఇదే నెల 15మే రోజున జగిత్యాల జిల్లా ఇబ్రాహీంపట్టణం మండలం వర్షాకొండ గ్రామంలో భావ్యంగా ఆవిర్భావం కానుంది. సంస్థ కరపత్రం తీసుకొని తెలంగాణ నుంచి ప్రఖ్యాత బహుజన గాయకులు



నాయకులు గుజ్జరి ప్రకాశ్ ముంబైకి వచ్చారు. దాదర్లోని బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి ఐతిహాసిక నివాసమైన రాజగృహ సాక్షిగా ఆవిష్కరించడం జరిగింది. ఇందులో ముంబై బహజన మేధావి మూలనివాసి మాలజీ, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, ముంబై తెలుగు సేవ సంఘం అధ్యక్షులు సులం బాబూరావు, గాయకులు భీంరత్న మాలజీ చేతుల మీదుగా విడుదల జరిగింది. మొదట చైత్యభూమి సందర్శించుకొని, నివాళి అర్పించిన అనంతరం బ్లూ ఆర్మీ ఉద్దేశం, లక్ష్య సాధన, జరపబోయే భావి కార్యక్రమాల గురించి గుజ్జరి ప్రకాశ్ సవిస్తరంగా వివరించారు. ఇట్టి ఆవిర్భావ సభకు ముంబై నుంచి వెళ్ళిన వలసజీవులు,పలు జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముంబై ప్రముఖులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## వేములకుర్తిలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం యామపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయగా సర్పంచ్ తరి రామనుజం స్థానిక నాయకులు ,రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని రైతులకు గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, నాయకులు పెంట లింబద్రి,పోతరాజు శివరాజం,కల్లెడ గణేష్,అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, వైస్ చైర్మన్ దుంపెట మహేష్,మాజి విడి సి చైర్మన్ ఎడిపెల్లి గంగరెడ్డి,రైతులు పెంట మహేష్,బస వెంపల్లి మల్లేష్,కట్కం విష్ణు, కోట రామకృష్ణ ,ఎఇఓ రవళి, సిబ్బంది మదు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ లోన్ల కోసం ఇంటర్వ్యూలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో సోమవారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్ అధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు (ఎస్సి కార్పొరేషన్) వివిధ యూనిట్ లకు సబ్సిడీ లోన్లకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 22 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. రుపాయలు లక్ష వి 2 ఎలక్ట్రానిక్ ద్విచక్రవాహనం,యూనిట్‌కి 12మంది, రెండు లక్షల నలభైవేల (జంతువులు)యూనిట్ కి 3,మూడు లక్షల (త్రి విలర్స్ ) యూనిట్‌కి 7మంది.ఇట్టి ఇంటర్వ్యూలో అభ్యర్థులు హాజరవడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంటు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లోకి డ్రైనేజీ మురుగు నీరు

**-పంటలు నష్టపోతున్న రైతులు**

**-పట్టించుకోని అధికార, ప్రజాప్రతినిధులు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 04 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె గ్రామంలో డ్రైనేజీ మురుగు నీరు సమీపంలోని పంటపొలాల్లోకి వెళ్లడంతోపాటు, డ్రైనేజీలోని చెత్త చెదారం పొలాల్లో మేటలు వేయడంతో వరి పొలాలు ఎదగక పూర్తిగా నష్టపోవడంతో గ్రామ సమీపంలోని పంట పొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని డ్రైనేజి మురుగునీరు పొలాల్లోకిచేరడంవల్ల దుర్వాసనరావడం, పగిలిన గాజు ముక్కలు చేరడంతో కూలీలు సైతం పొలం పనులకు రావడంలేదని, ఉన్నకాస్త భూమిలో పంటపండించేం దుకు ట్రాక్టర్, కూలీలను బ్రతిమాలి కూలి డబ్బులు ఎక్కువగా ఇచ్చి వరిపంట సాగుచేస్తే డ్రైనేజీ మురుగు, చెత్త చెదారం చేరి పంట ఎదగక తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని డ్రైనేజీ మురుగు నీరు పొలాల్లోకిరాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల కు, స్థానిక ప్రజాప్రతి నిధులకు విన్నవించినా ఫలితంలేదని, ప్రస్తుత సంవత్సరం కూడ పంటలు పండక నష్టపోయామని,ఇప్పటికైనా గ్రామం లోని డ్రైనేజీ మురుగు నీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకొని మా పేద రైతులను ఆదుకోవాలని రాజక్కపల్లె గ్రామ సమీప భూముల రైతులు అధికార, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు హర్షణీయం

**-ఈ నెల 5న చేపట్టిన నిరాహార దీక్ష రద్దు**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 4** : ఈనెల 2న జరిగిన టీజీఈజేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగ,పెన్షనర్లకు ఊరటనిచ్చాయని, అందుకే ఈ నెల 5న టీజీ ఈజేఏసీ తలపెట్టిన నిరాహార దీక్ష రద్దు చేసుకున్నట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లాకేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో ఈ నెల 5న టీ జీ ఈ జేఏ సి తలపెట్టిన నిరాహార దీక్షతో పాటు అన్ని నిరసన కార్యక్రమాలు సీఎం.హామీ మేరకు రద్దు చేసుకున్న సందర్భంగా సీఎం కీలక నిర్ణయాలు, హామీలను హరి అశోక్ కుమార్ వివరించారు.పీఅర్సీపై వెంటనే నివేదిక సమర్పించాలని శివ శంకర్ కమిటీని ముఖ్య మంత్రి ఆదేశించారని, ఈ నివేదిక ఆధారంగా జేఏసీ నేతలతో చర్చించి కొత్త వేతన సవరణ ఫిట్మెంట్ ప్రకటిస్తామని,పెండింగ్ లో ఉన్న 5 డి.ఏ.బకాయిలను కలుపుతామన్నారు. జూన్ 1వ తేదిలోగా రాష్ట్రము లోని ఉద్యోగులకు,పెన్షనర్లకు కొత్త ఆరోగ్య కార్డులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు కోసం రూ. 6000 కోట్లు చెల్లిస్తామని గడువు ప్రకటించారు. ఆధనంగా రూ. 1000కోట్లు పెండింగ్ బకా యిల కోసం కేటాయిస్తామన్నారు.ఓ. పి. ఎస్. అమలుపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారని,జేఏసీ 68 డిమాండ్లలో ఇప్పటికీ 26డిమాండ్స్ నెరవేర్చడం,మిగతా డిమాండ్స్ కు హామీ ఇవ్వడంతో నిరాహార దీక్ష విరమణ నిర్ణయం టీజీఈ జేఏ సీ తీసుకున్నట్లు హరి అశోక్ కుమార్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సీ. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి యాకుబ్,ఆర్గనైజింగ్ కార్య దర్శులు సత్యనారాయణ,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్,మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకుబ్, ధర్మపురి అధ్యక్షులు కే.గంగాధర్,రాయికల్ అధ్యక్షులు రాములు పాల్గొన్నారు.

# కోరుట్ల డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,04** : సోమవారం: కోరుట్ల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నూతనంగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించబడింది. సోమవారం కోరుట్లలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను డివిజన్ స్థాయి అధికారులు మరియు తహసీల్దార్లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 9 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 7,మున్సిపల్‌కు 1, పంచాయతీ రాజ్‌కు 1ఫిర్యాదు ఉన్నట్లు వెల్లడించారు .ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్.జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు మండలాల నుండి ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి ప్రజావాణికి హాజరయ్యారని తెలిపారు.అధికారులు తమ శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను సానుకూలంగా పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారుప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నాం 1.30 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల



తహసిల్దార్ కృష్ణ చైతన్య,డిఎల్‌పి ఓ డిప్యూటీ డిఎంహెచ్ ఓ,ఏడిఏ,డి ఈ (ఎలక్ట్రిసిటీ),సిడిపిఓ,తహసీల్దార్లు,డి ఇ.ఆర్ అండ్ బి,డిఇఇ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఎస్‌సిడి ఓ,ఏబిసిడిఓ,డిఈ హౌసింగ్, ఏటిడిఓ,వంటి డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.యం. హెచ్. ఓ.జైపాల్ రెడ్డి,పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డి.ఈ.ఈ.ఎం.సత్యనారా యణ, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాల నిర్వహణ

**-విద్యుత్ భద్రత మీ చేతుల్లోనే జాగ్రత్తే ప్రాణ రక్షణ**

**-టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 4** : గృహ వినియోగదారులు, రైతులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం స్పష్టం చేశారు. జీరో ప్రమాదాల లక్ష్యంగా పెట్టుకుని మే 1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సర్కిల్ పరిధిలో అధికారులు, సిబ్బంది వాల్ పోస్టర్స్, కర పత్రాలు పంపిణీ చేస్తూ గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ పిలుపునిచ్చారు.వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, సపోర్టు వైర్లు, స్విచ్ బోర్డులు, పరికరాలను తాకరాదన్నారు. తెగిపోయిన, వేలాడుతున్న లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాకవద్దని, వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ. దండెలపై విద్యుత్ వైర్లు దాటితే షాక్ ప్రమాదం ఉంటుందని, ప్లాస్టిక్ దండెలను మాత్రమే ఉపయోగించాలన్నారు.ఇంటి ముందు ఉన్న రేకులు, మెటల్ షీట్లు, గేట్లు మొదలైన వాటికి విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉన్నందున వైర్లు వాటిని తాకకుండా జాగ్రత్త వహించాలన్నారు. వ్యవసాయ మోటార్లు, ఫుట్ వాల్వులు, పైపులు తడిగా ఉన్నప్పుడు తాకరాదని, పంపు సెట్లు, స్టార్టర్లు తప్పనిసరిగా సరైన ఎర్తింగ్తో ఉండాలని, ఎర్తింగ్ లేని మోటార్లు,జి.ఐ పైపులు, ఫుట్ వాల్వులు అత్యంత ప్రమాదకరమన్నారు. విద్యుత్ పనులను స్వయంగా చేయకుండా అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ ద్వారా మాత్రమే చేయించాలని, వ్యవసాయ మోటార్లకు జాయింట్లు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లు మాత్రమే వినియోగించాలన్నారు. ఇంటి వైరింగ్కు సరైన ఎర్తింగ్ తప్పనిసరి అని, ఐఎస్ఐ మార్క్ గల నాణ్యమైన ప్లగ్గులు, స్విచ్లు, ఛార్జర్లు మాత్రమే ఉపయో గించాలన్నారు. పంట పొలాలను అడవి పందుల భారీ నుండి రక్షించడానికి కరెంట్ ఫెన్సింగ్ పెట్టరాదని, చట్ట రీత్యా నేరమన్నారు. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఈ తెలిపారు. ప్రతి వినియోగదారు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఐఎస్ఐఐ మార్క్ గల పరికరాలను ఉపయోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ భద్రతా సూచనలు పాటించలని విద్యుత్ అధికారుల సేవలు పొందాలని కోరారు. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (04)** : ప్రజా క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటుందని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్‌రాజ్ అన్నారు.సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన ఓద్దె రాజు,పడాల సురేష్ లకు మంజూరు అయిన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,కళ్లెం శ్రీను,నవీన్,మల్లేష్,రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి



**చురకలు విలేకరి,బీర్పూర్,మే 4** : బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని కోరుతూ మాజీ జడ్పిటిసి ముక్క శంకర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద పోసి ప్రతి రోజు కాపాల కాస్తున్నారని, మే మొదటి వారం వచ్చిన ఇప్పటికి కొనుగోళ్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని కోరారు.

## ఇందిరమ్మ ప్లాట్ల కేటాయింపుపై ప్రజావాణిలో వినతి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మే 4** : మండలంలోని కొనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ప్లాట్లు కేటాయింపు జరపాలని, నిరుపేద కుటుంబాల రేషన్ కార్డులు తొలగించకుండా రెవెన్యూ అధికారులచే రీసర్వే జరిపించాలని సోమవారం గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి,ఉపసర్పంచ్ జక్కని పరంధాములు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 30నుంచి 35 ఇందిరమ్మ ఫ్లాట్ల కోసం తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారాని అలాగే గతంలో ఇందిరమ్మ ఫ్లాట్ల కేటాయింపుపై ప్రొసిడింగ్ కాఫీలు అందజేసిన ఇప్పటికి ప్లాట్ల కేటాయింపు జరగలేదని తెలిపారు .గతంలో ప్రోసిడింగ్ తో పాటు ప్రస్తుత దరఖాస్తులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఫ్లాట్లు కేటాయించాలని కోరారు.ఉపసర్పంచ్ జక్కని పరందాములు ఉన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతికి మంత్రి అడ్లూరికి ఆహ్వానం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ,మే 4** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కొండగట్టు దేవాలయ అర్చకులు ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను సోమవారం హైదరాబాద్లో అందజేశారు.పెద్ద హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించాలని జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్కువ సమయంలో దర్శనమయ్యే విధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు.

# నా కుమారులకు ప్రాణహాని ఉంది...రక్షించండి సారూ..!

**-పోలీసు అధికారులకు వృద్ధ దంపతుల వేడుకోలు**
**-రెండు నెలలుగా తెగని తాళిబొట్టు వివాదం**
**-పోలీసులు స్పందించకుంటే తండాలో ఘర్షణలు జరిగే ప్రమాదం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 4 :** తన ఇద్దరు కుమారులు జరుపుల ఓం ప్రకాష్, జరుపుల శంకర్ లకు గ్రామంలోని ఒక వర్గం వ్యక్తుల నుండి ప్రాణహాని ఉందని, పోలీసు అధికారులు తమ కుటుంబానికి రక్షణ కల్పించి తమ కుమారుల ప్రాణాలు కాపాడాలని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని పెరికపల్లి తండా చెందిన వృద్ధ దంపతులు జరుపుల కోమటి, జరుపుల మంగీరాం లు కన్నీళ్ల పర్యంతమయ్యారు. వ్యవసాయ భూమి కౌలు విషయంలో తమ చిన్న కుమారుడు ఓం ప్రకాష్ కు తండాలోని మరొక వర్గం వ్యక్తులకు వివాదం తలెత్తిందని తెలిపారు. ఒక వర్గానికి చెందిన వ్యక్తులు రెండు నెలల కిందట తమ ఇంటి మీదికి వచ్చి దాడి చేశారని,తమ కుమారులు ఇద్దరినీ కొట్టారని అడ్డుకోబోయిన తమ మహిళలపై దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడు జరుపుల శంకర్ భార్య లక్ష్మి మెడలోని తాళిబొట్టును దౌర్జన్యంగా లాక్కెళ్లారని వాపోయారు. గొడవలో లాక్కెళ్లిన తమ కోడలు లక్ష్మి మెడలోని తాళిబొట్టును తమపై దాడి చేసిన వ్యక్తుల నుండి ఇప్పించాలని తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్నా తమకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**చంపుతామని బెదిరిస్తున్నారు..**

తమపైనే పోలీస్ స్టేషన్ లో దాడి కేసు పెడతారా,మీ ఇద్దరు కుమారులను చంపేస్తామంటూ ఒక వర్గానికి చెందిన వ్యక్తులు బెదిరిస్తున్నారని జరుపుల ఓం ప్రకాష్,జరుపుల శంకర్ లతల్లి జరుపుల కోమటి ఆవేదన వెలిబుచ్చింది. తమపై దాడి చేసిన వ్యక్తుల దగ్గరనే తాళిబొట్టు ఉందని,వారి దగ్గర నుండి తిరిగి ఇప్పిస్తామని తమకు పోలీసులు చెప్పారని తెలిపింది.సదరు వ్యక్తుల వద్ద ఉన్న తన కోడలి తాళి బొట్టు కోసం రెండు నెలలుగా తిరిగిన పట్టించుకోలేదని ఆవేదనగా తెలిపింది.తాళిబొట్టు ఇప్పించే వరకు సదరు వ్యక్తులకు కౌలు కింద ఇచ్చిన పొలంలో పండిన పంటను కోయకుండా చూడాలని చెప్పిన పోలీసులు తాజాగా సోమవారం తన కుమారులను స్టేషన్ కు పిలిపించి, అదే సమయంలో వరికోత మిషన్ సహాయంతో సదరు వ్యక్తులు పంటను కోసుకునేలా సహకరించారని కన్నీళ్ల పర్యంతమైంది.ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ కుమారులకు సదరు వ్యక్తుల నుండి రక్షణ కల్పించడంతోపాటు దాడి చేసి లాక్కెళ్ళిన తన కోడలి తాళిబొట్టును తిరిగి ఇప్పించాల్సిందిగా చేతులెత్తి వేడుకుంది.పోలీసులు స్పందించ నట్లయితే తండాలో మరింత ఘర్షణ వాతావరణం తలెత్తే ప్రమాదం ఉంది.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దంపతులు, ఎమ్మెల్యే**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 04 :** తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.సోమవారం రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారినీ పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని దర్శించడం చాలా సంతోషంగా ఉంది.ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై, రాష్ట్ర ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ,ఆలయ చైర్మన్ నాయినేనీ సంపత్ రావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి : ఎస్సై కొట్టే ప్రసాద్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 4 :** అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి అని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలను సోమవారం భారీ ఎత్తున వాహనాలను సోదా చేశారు. పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద ఆ దారి ఉండ వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కరీంనగర్ పట్టణంలో ఆదివారం బంగారం దుకాణంలో పెద్ద ఎత్తున దొంగతనం కావడంతో ఆ దారి గుండా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి పంపించారు. అనుమానితులను వారి వివరాలు అడిగి వారి యొక్క ఐడెంటి కార్డు గాని ఆధార్ కార్డు వంటి వాటిని ఎస్సై కొట్టే ప్రసాద్ పరిశీలించారు. ఎవరైనా వాహనాల్లో అనుమానితులు ఎదురైతే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. ముఖ్యంగా పట్టపగటలే చోరీ అవడంతో వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వాహనాల తనిఖీ లో హెడ్ కానిస్టేబుల్ బాపన్న సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యుల కుటుంబాన్ని పరామర్శించిన “ఆది”



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 04 :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిరిసిల్ల పట్టణానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యుల కుటుంబాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులైన బొల్లి రాజు, బొల్లి రామ్మోహన్లను కలిసి ఆది శ్రీనివాస్ వారిని ఓదార్చారు. ఒకే కుటుంబానికి చెందినఆరుగురు వ్యక్తులు అకాల మరణం చెందడం ఆ కుటుంబానికి తీరనిలోటుఅనిఈబాధ వర్ణనాతీతమనిఆవేదన వ్యక్తం చేశారు.పరమర్శించినవారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డిసిసి ప్రెసిడెంట్ సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం

**-విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సర్క్యూట్ వల్ల పశుగ్రాసం ఆస్థిక్ పైప్ లైన్ విద్యుత్ వైర్లు దగ్ధం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 04 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన కొండే వెంకట్ రెడ్డి అనే రైతు పొలం మధ్యలో ఎస్ఎస్ 5 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సర్క్యూట్‌తో 5ఎకరాల పశుగ్రాసం వ్యవసాయ బావికి చెందిన అస్తిక్ పైపులు విద్యుత్తు స్తంభము నుండి మోటార్ వరకు గల విద్యుత్ వైర్స్డు కాలి బూడిదయ్యాయి.దీంతో పాటు తన పొలంలోపెంచుకుంటున్న మామిడి చెట్లు కట్టెలు కాలిపోయాయి.దీంతో ఆ రైతుకు 25వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు.ప్రతిసారి ట్రాన్స్ఫార్మర్ తరచుగా విద్యుత్ సర్క్యూట్ అయ్యి గతంలో నాలుగైదుసార్లు పాడి గేదేల కోసం పోలంలో నిల్వచేసుకున్న గడ్డివాములు పశుగ్రాసం ధగ్ధమై చాలా నష్టపోయానని రైతు కొండె వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ట్టాన్స్ఫార్మర్‌ను నా పోలం మద్య నుండి తొలగించాలని సెస్ కార్యాలయం చుట్టు చెప్పులు ఆరిగేలా తిరిగి మెరపెట్టుకున్న ఇప్పటి వరకు తొలగించడం లేదు ఒక్కసారి కూడా నష్టపరిహారం ఇప్పించిన పాపాన పోలేదని చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు ఉంది నా పరిస్థితి అని వెంకట్ రెడ్డి అంటున్నారు.నా పొలంలోనే మరోవైపు గట్టుమీద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పెట్టడానికి స్థలం చూపెట్టినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్పందించడం లేదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ఎన్ పిడిసిఎల్ అదికారులు మోఖా పరిశీలన చేసి ట్రాన్స్ఫర్మర్ మరోచోటుకు మార్చాలని రైతు వెంకట్ రెడ్డి కోరుతున్నారు.

## సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘహాల్ నిర్మాణానికి స్థలం ఇప్పించండి

**-సర్పంచ్ మెడిశెట్టి పద్మ బాలయ్యకు వినతి పత్రం సమర్పించిన సంక్షేమ సంఘం ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 04 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన తాము సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సమావేశాలు నిర్వహించుకోవడానికి ఒక హాల్ కావాలి అందులో బాత్రూమ్‌లు స్నానాలగదులు వేసవికాలంలో చెట్ల క్రింద కూర్చోవడానికి ఉధ్యాన వనం కావాలి యోగ చేసుకోవడానికి స్థలం కావాలి కనీస సౌకర్యాలు కావాలి.అందుకోసం గ్రామ మధ్యలో ఖాళీస్థలం ఉంటే ఖాళీ స్థలం ఇప్పించండి లేదా గ్రామశివారులో బైపాస్ రోడ్‌లో అయినా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దిక్కు అయినా పోతురెడ్డి పల్లె వైపు అయినా ఇప్పించాలని సర్పంచ్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొంపెల్లి నరసయ్య ఉప అధ్యక్షురాలు మామిండ్ల లక్ష్మి జనరల్ సెక్రెటరీ మునిగే చంద్రయ్య,అన్నయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరు రమేష్ బాధ్యతలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 4 :** బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా తన్నీరు రమేష్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో బెల్లంపల్లిలో పనిచేసిన తన్నీరు రమేష్ ఎన్నికల సమయంలో బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మున్సిపల్ కమిషనర్ గా సంపత్ రెడ్డి ఎన్నికల విధులు నిర్వర్తించారు. తిరిగి ఎట్టకేలకు తన్నీరు రమేష్ బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించినప్పటికీ ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతున్న కమిషనర్ తన్నీరు రమేష్ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి రోడ్డు విస్తరణ బాధితులకు, చిరు వ్యాపారులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

**-బెల్లంపల్లి ఏడిఏ రాజ నరేందర్**



చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 4: రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేసి అద్భుతాలు సృష్టించాలని బెల్లంపల్లి ఏడిఏ రాజ నరేందర్ సూచించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదిక భవనంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలు వేసే సమయంలో తప్పని సరిగా మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు చేయించాలని రైతులకు సూచించారు. మట్టి నమూనాల పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎలాంటి ఎరువులను వినియోగించాలో వ్యవసాయ అధికారులను తెలుసు కోవాలని కోరారు.రైతులకు మట్టి నమూనాలు ఎలా సేకరించాలో వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి వివరించారు.అదేవిధంగా గురిజాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేలల ఆరోగ్యం, పరిరక్షణ,కేంద్రీయ సాగు విధానాల వల్ల కలిగే ప్రయోజనాలు,ఖరీఫ్‌కు అనుకూల వరి వంగడాల పై బెల్లంపల్లి ఏవో సుద్దాల ప్రేమ్ కుమార్ రైతులకు వివరించారు.తాళ్ల గురిజాల ఎఎస్ఐ వలీ మాట్లాడుతూ నకిలీ విత్తన సాగు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, పశు వైద్యాధికారి డాక్టర్ పావని, హార్టికల్చర్ అధికారి అర్చన, డిప్యూటీ తహసిల్దార్ హమీద్, హెచ్ ఈ ఓ శ్వేత తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఏఐ, రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాం భేష్..!

**- ఇలాంటి సమ్మర్ కోచింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయి**

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 4 : వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించుకు నేందుకు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సమ్మర్ కంప్యూటర్,ఏఐ & రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం'ను సోమవారం ప్రారంభమైంది.గాంధీ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లెర్నింగ్ ప్రోగ్రాం తీరుపై అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్,ఏఐ,రోబోటిక్స్‌పై ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు. భవిష్యత్తులో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థుల కు కంప్యూటర్ వినియోగం, ఏఐ యొక్క దైనందిన జీవితంలో ఉపయోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ, ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్.రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాంబాబు, స్వరూప్ చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతోపాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్ రాహూల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.

# అంతరాయాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, మే 04 : జిల్లాలో ధాన్యం కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని ,ప్రస్తుతం పీక్‌దశలో కొనసాగుతు న్నందున ఎటువంటి అంతరాయాలు లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు ఆదేశించారు .సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పౌరసరఫరాలు శాఖ,సంస్థ, వ్యవసాయ ,సహకార, డిఆర్డీఓ, పంచాయతీ రాజ్, వైద్య శాఖల అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు, సౌకర్యాలు పట్ల థర్డ్ పార్టీ పరిశీలనకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.జిల్లాలో 185 కేంద్రాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటివరకు 130 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాని,మిగిలినవి సత్వరం ప్రారంభించాలని తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఐదు పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించినట్లు వెల్లడించారు.ఇప్పటివరకు 108 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు.ఈ సీజన్‌లో మొత్తం 1లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.గత సంవత్సరం లక్షా 7వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని,ఈ సంవత్సరం వరి పంట అధికంగా పండినందున మరింత ఎక్కువ ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని తెలిపారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న 4రోజులు జిల్లాకు వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్లు,గన్ని సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. కోతలు ప్రారంభమైన నేపథ్యంలో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ,పోలీసు ,వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కొనుగోలు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల వారీగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించామని అన్నారు.వ్యవసాయ శాఖ ఏఈఓలు రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సరైన విధానంలో ధాన్యం విక్రయానికి మార్గదర్శకాలు అందించా లని సూచించారు.ప్రస్తుతం పీక్ మూవ్‌మెంట్ కొనసాగుతున్నందున ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులకు టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అంగీకార పత్రాలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు,వ్యవసాయ అధికారి బాబూరావు,సహకార అధికారి వాలియా నాయక్,డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత,వైద్యశాఖ అధికారి డా మధుసూదన్ ,రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు : ఎస్పీ



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 04 : మంగళవారం రోజున గంభీరవుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతాచర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట మాజీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వాహకులు కటుకం మృత్యుంజయం డిఎస్పీ నాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్ మాజీ ఉపసర్పంచ్ బాలయ్య సురేష్ పటేల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ శవం అంత్యక్రియలకు మార్వాడి యువ మంచ్ చేయూత



చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 4 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మరణించారు. జిఆర్ పి పోలీసుల ద్వారా సమాచారం తెలుసుకున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన మార్వాడి యువ మంచ్ మాజీ అధ్యక్షులు ఓం ప్రకాష్ మారు సోమవారం శవం అంత్యక్రియలు చేసేందుకు ముందుకు వచ్చారు. బెల్లంపల్లి శాఖ అధ్యక్షులు కృష్ణకాంత్ సోనీ కి విషయాన్ని తెలియజేశారు. మార్వాడి యువ మంచ్ సభ్యులు అనాధ శవం అంత్యక్రియల కోసం రూ 5 వేలు విరాళం అందజేసి శవం అంత్యక్రియల కార్యక్రమాన్ని దగ్గరుండి జరిపించారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 4 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రామిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 99మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని,పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లోపరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్‌కు 75 దరఖాస్తులు, హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ కు 14దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్,రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జ్యువెల్లరీ షాప్లో దోపిడి ఘటన బాధాకరం

**-మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 4 :** కరీంనగర్ లోని పిఎంజె జ్యువెల్లరీ షాప్ లో దోపిడి ఘటన బాధాకరమని, సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్ర, రాష్ట్ర హోంశాఖ మంత్రులు రాజీనామా చేయాలని మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ వ్యాపారస్తులు రాష్ట్రానికి పెద్ద ట్యాక్సులు కడుతున్న వారికి కనీస రక్షణ లేకుండా పోయిందన్నారు.రాష్ట్రంలో హోంశాఖ సీఎం రేవంత్ రెడ్డి తన వద్దే పెట్టు కోవడంతో శాంతిభద్రతలు కరువ య్యాయని విమర్శించారు.ఇలాంటి ఘటనలతో రాష్ట్రంలో పెట్టుబడు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఎలా ముందుకు వస్తారని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాని కి చెందిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ఇలాకలో జరిగిన ఈ ఘటనలో ఇప్పటి వరకు నిందితులను పట్టుకోకపోవడం అసమర్థతకు నిదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దుండగులు భయం లేకుండా మాస్కులు ధరించి తుపాకుల తో సంచరిస్తూ వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేను బ్రతికే ఉన్నా....!

**-మరణ ధృవీకరణతో భూమి బదిలీ**
**-ఫిర్యాదు చేసిన స్పదించని అధికారులు**
**-మెట్పల్లి ఆర్డీఓ కార్యక్రమంలో బాధితుడి ఆవేదన**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (04) :** భుమి విక్రయించటం మృత్య శాపం గా మారి మరణించినట్లు దొంగ సర్టిఫికెట్ లు సృష్టించి పట్ట మార్పిడి చేసుకున్నట్లు భాదితుడు అవేదన చెందాడు.వివరాల్లోకి వెల్లితె జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం గోదూర్ గ్రామానికి చెందిన అరిగెల నారాయణ తన పేరున్న ఎకరం 12 గుంటల భూమిని కూడా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలతో ఇతరుల పేరిట విరాసత్ పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ముత్యంపేట శివారులోని సర్వే నెంబర్ 752/ఆ/3లో ఉన్న భూమిని గోదూర్ గ్రామానికి చెందిన పుప్పాల మధు అక్రమంగా తన పేరిట నమోదు చేయించుకున్నాడని తెలిపారు.గత ఆరు నెలలుగా మల్లపూర్ తహశీల్దార్ కార్యాలయం,జిల్లా కలెక్టర్ కార్యాలయం , ప్రజావాణి కార్యక్రమాల్లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిసారిగా 2025 నవంబర్ 24న జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనంతరం 2026 జనవరి 05న మరోసారి ఫిర్యాదు చేయగా విచారణ జరపాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసినట్లు పోస్టు ద్వారా సమాచారం అందిందన్నారు.విచరణ నిర్వహించిన రెవెన్యూ అధికారులు కూడా భూమి అక్రమంగా పట్టా చేయించుకున్నట్లు నిర్ధారించి నివేదిక సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మూడోసారి మెట్ పల్లి ఆర్డీవో కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సోమవారం ఆర్డీవో నర్సింహరావుకు ఫిర్యాదు చేసినట్లు నారాయణ తెలిపారు. విచారణలో అక్రమం జరిగినట్లు అధికారులు నిర్ధారించినప్పటికీ సంబంధిత వ్యక్తులు, అధికారులపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. నేను బ్రతికే ఉన్నాను కానీ రికార్డుల్లో చనిపోయినవాడిని చేశారు. నా భూమిని కబ్జా చేసేందుకు తప్పుడు పత్రాలు సృష్టించారు అంటూ నారాయణ కన్నీటి పర్యంతమయ్యారు. వరుసగా వెలుగులోకి వస్తున్న ఈ ఘటనలతో మల్లాపూర్ మండలంలో రెవెన్యూ శాఖలో అసలు ఏమి జరుగుతుందనే చర్చ ప్రజల్లో తీవ్రంగా సాగుతోంది.తప్పుడు ధృవికరణ పత్రలు సృట్టించిన అదికారుల పైన చర్యలు తిసుకోవలని భాదితుడు కోరాడు.

# దోపిడీ ఘటనను రాజకీయం చేయడం తగదు

**-అభద్రత భావం పెంచేలా వ్యవహరించకండి**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గంగుల పాడి కౌశిక్కు వెలిచాల రాజేందర్ రావు హితవు**
**-బాధితుల వైద్య ఖర్చులు నేనే భరిస్తా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 4 :** కరీంనగర్ దోపిడీ కాల్పుల ఘటన పై బీఆర్ఎస్ బిజెపి నాయకులు రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కేంద్రం మంత్రి బండి సంజయ్,బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకరు పాడి కౌశిక్ రెడ్డి ఆపత్కాలంలో బాధితులకు అండగా నిల్వాల్సింది పోయి ప్రజల్లో అభద్రత భావం నెలకొనేలా రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేయడం బిఆర్ఎస్ బిజెపి నేతలకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు.పీఎంజే జువెలర్స్లో కాల్పుల ఘటనలో గాయపడి కరీంనగర్ లోని వెంకటాద్రి రెనే అపోలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం సాయంత్రం వెలిచాల రాజేందర్రావు పరామర్శిం చారు.ఈ సందర్భంగా కాల్పుల ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా జ్యోతినగర్లోని పీఎంజే జ్యువెలర్స్ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు.ఘటన ఏవిధంగా జరిగింది అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నా రు.అభరణాల చోరీపై ఆరా తీశారు ఈ సందర్భంగా మీడియాతో రాజేందర్రావు మాట్లాడుతూ కరీంనగర్లో జరిగిన దోపిడీ కాల్పుల ఘటన పై బిఆర్ఎస్ బిజెపి నేతలు రాజకీయం చేయడం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైనది కాదన్నారు.కరీంనగర్లో శాంతిభద్రతల పరిరక్షణకు డైనమిక్ సిపి గౌష్ ఆలం పోలీస్ అధికారులు నిత్యం ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు.దోపిడీ కాల్పుల ఘటన జరిగిన వెంటనే స్పందించి సిపి తక్షణం చర్యలు తీసుకున్నారని చెప్పారు.క్లూస్ టీమ్స్ ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దించి విచారణ ముమ్మరం చేశారని జిల్లా వ్యాప్తంగా గాలింపులు తనిఖీలు చేపట్టారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ పోలింగ్ సింగుతో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఓదార్పు ఇవ్వాల్సింది పోయి రాజకీయ వ్యాఖ్యలు చేయడం తగదని విపక్షాలకు సూచించారు.గాయపడ్డ బాధితుల ఆసుపత్రి ఖర్చులు తాను భరిస్తానని వారి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వారి ఇంటికి వెళ్లి మరోసారి పరామర్శి స్తానని రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రం లో శాంతిభద్రతలు చాలా బాగా ఉన్నా యని కరీంనగర్ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని రాజేందర్రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న గుమ్మడి రాజకుమార్ ఆకుల నందిని ఉదయ్,భాస్కర్ నాయక్ కాంతాల జగన్ రెడ్డి ఇక్రమ్ సికిందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్,కాంగ్రెస్ నాయకులు గంట కళ్యాణి రావణ్ నాయక్ వేముల శ్రీనివాస్ తిప్పారపు శ్రీనివాస్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, జిల్లోజి శ్రీనివాస్, దుగ్గు మహేందర్, ఆటేపు వేణు, వేల్పుల వెంకటేష్,పోరండ్ల రమేష్ ,కాసారపు కిరణ్ గండి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన



**చురకలు విలేఖరి వీణవంక మే 04 :** తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను సోమవారం వీణవంక మండల పరిధిలోని వీణవంక,వల్బాపూర్, రెడ్డిపల్లి, కోర్కల్,చల్లూరు రైతు వేదికలలో రైతులకు భూసార పరిరక్షణ పై అవగాహన కల్పించారు. భూమి పరిరక్షణ,భూసార పరీక్షలు చేయు విధానం, శాంపిల్ తీయు విధానం రైతులకు వివరించారు.ఏడిఏ సునీత, ఏవో గణేష్, ఏఈఓ లు సంగీత,గౌతమి,అచ్యుత్, శ్రవణ్ రైతులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి,బీర్పూర్,మే 4 :** బీర్పూర్ రైతు వేదికలో సోమవారం రైతువారం కార్యక్రమంలో భాగంగా పలు వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. రైతులకు మట్టి పరీక్షల అవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానం,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల సిఫారసు మరియు యూరియాని సిఫరాసు మేరకు వాడటం,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం,పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు,మార్కెట్లో గిరాకీ ఉన్న సన్న రకం వరి రకాలు పండించడం,సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత , సాగు నీటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు.పచ్చి రొట్ట పైర్లు సాగు చేసుకోవాలని, పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోకలియ దున్నే పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తిరుపతి, వినోద్, శిరీష, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్**




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 04 :** ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడటంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని తిమ్మాపూర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ అన్నారు. 2025--26 విద్యా సంవత్సర పదో తరగతి పరీక్షల్లో మన్నెంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించిన సందర్భంగా, సోమవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై 500 లకు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను సన్మానించారు. జ్ఞాపికలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ ఫలితాల సాధనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మోహన్ రావు,ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తమ పాఠశాలలో చేరే విద్యార్థుల చదువుకు, భవిష్యత్ ప్రగతికి పూర్తి బాధ్యత వహిస్తామన్నారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద కిషోర్, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కోర్టులో.. డంపింగ్ "బంతి"

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ పట్టణంలో 40 రోజుల నుండి డంపింగ్ యార్డ్ రద్దు కోసం జరుగుతున్న రిలే దీక్షలు ఎట్టకేలకు ముగిస్తాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ జేఏసీ నేతలను హైదరాబాద్కు తీసుకువెళ్లి.. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో చర్చలు జరిపారు. డంపింగ్ యార్డ్ రద్దు అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో జేఏసీ కూడా ఇందుకు అంగీకరించింది. అలాగే డంపింగ్ యార్డ్ రద్దు కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది తాత్కాలిక విరామమేనని ప్రకటించింది. హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ శివారులో డంపింగ్యార్డ్ కోసం ప్రభుత్వం స్థలాన్ని సేకరించాలని నిర్ణయించడంతో వివాదం ప్రారంభమైంది.డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రిలే దీక్షలు ఆందోళనలు జరిగాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆందోళనలో పాల్గొన్నారు. ఆయన కూడా మంత్రులను కలిశారు. ఒకరోజు బందుకు పిలుపునివ్వడంతో పాటు ఒకరోజు దీక్షలో పాల్గొన్నారు. పోతిరెడ్డి పేట నుండి హుజురాబాద్ వరకు పాదయాత్ర కూడా చేశారు. జేఏసీ దీక్షల ఫలితంగా మంత్రి శ్రీధర్ బాబు నుండి ఒక హామీ లభించింది. కాగా డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వ నుండి స్పష్టమైన ప్రకటన లేదా ఉత్తర్వులు రావాల్సి ఉంది. ప్రస్తుతం డంపింగ్ యార్డ్ బంతి కాంగ్రెస్ కోర్టుకు చేరుకుంది. మళ్లీ ప్రభుత్వం ఈ విషయంలో ఏమాత్రం ముందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీపై ప్రభావం పడటంతో పాటు ప్రజల్లోనూ వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. డంపింగ్ యార్డ్ విషయంలో జేఏసీ తీసుకున్న చొరవను, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించిన తీరును, అధికార పార్టీ నేతగా వొడితల ప్రణవ్ ప్రభుత్వంతో మంత్రులతో చర్చించిన విధానం..అందరూ ప్రశంసిస్తున్నారు.



# ప్రారంభమైన బిలీవర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**-పాల్గొన్న పాస్టర్లు వివిధ పార్టీలను నాయకులు**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రిస్టియన్ బిలీవర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ డి రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి రోజు కోనరావుపేట డేవిడ్ వారియర్స్ వర్సెస్ గొల్లపల్లి, రెండవ మ్యాచ్ కోనరావుపేట గ్రేస్ వర్కర్స్ వర్సెస్ కోనరావుపేట గ్రేస్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్రీడాలు స్నేహభావం పెంపొందించేందుకు ఎంతగానో దాహదపడతాయని అన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా క్రిస్టియన్ బిలీవర్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని వివిధ పార్టీల నాయకులు అన్నారు. ది రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కూడా ఇలాగే క్రీడాలు జరిపించాలని పలువురు పాస్టర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ది రాజేష్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనగందుల నరసింహులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం గౌస్ బాయ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, పాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, గుండాడి రాంరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ లు బాల్రెడ్డి, కొర్రి అనిల్ కుమార్, పాస్టర్లు అబ్రహం, ఏసుదాస్, మధుబాబు, దేవరాజు, ప్రభుదాస్, నతానియల్, జోసెఫ్, దేవనందు, ఆర్గనైజర్లు కులేరి కిషోర్ కుమార్, దీప్తి కుమార్, శేఖర్, దానియేల్, సింగారం మధు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 4** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి,బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు,నీడ,తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్కార్డు ద్వారావారి గుర్తింపును ధృవీకరించాలని , రైతు భూమి విస్తీర్ణం,పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.



# పైడిమడుగులో ఉచిత మెగా వైద్య శిబిరం



**- 563 మందికి పరీక్షలు, 66 మందికి శస్త్రచికిత్సలు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 04 :** గ్రామ ప్రజలకు ఇంటి వద్దకే నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ ఆరోగ్య రథం ద్వారా సోమవారం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 563 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జుజ+, ఎక్స్రే, మమోగ్రఫీ, 2డీ ఎకో, రక్త పరీక్షలు వంటి సేవలు అందించారు. పరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమైన 66 మందిని కరీంనగర్లోని ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మంగళవారం రోగులను ఉచిత బస్సు సౌకర్యంతో ఆసుపత్రికి తరలించి, వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బదుగు భూమేశ్వర్, వైద్యుల బృందం, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఫౌండేషన్ మేనేజర్ గీతారెడ్డి, సిబ్బంది అలీ, శ్రీకాంత్, రఘుపతి, శ్యామల, విజయ, దొరసాని సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో

# పేదల సొంతింటి కల సాకారం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, బీర్పూర్, మే 4 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంతో పేదల సొంతింటి కల సాకారం చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బీర్పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామానికిచ ఎందిన తిరుమల గంగవ్వ వెంకటేష్ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పథకంలో భాగంగా రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారమవుతుందన్నారు. అర్హులుందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తెమ్మ, ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు నారపాక రమేష్, సర్పంచులు హరీష్, సాగర్, సుషీన్, రాజ్ కుమార్, తిరుపతి, గ్రామ నాయకులు సంతోష్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో కాషాయ జెండా ఎగరేస్తాం

**-బిజెపి సీనియర్ నేత గంగిశెట్టి రాజు**

**-హుజురాబాద్లో బిజెపి సంబరాలు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 4 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి స్పష్టమైన ప్రభావాన్ని చూపిందని, రాబోయే కాలంలో తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేస్తామని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇక తన పార్టీ సుస్థిరంగా ఉంటుందని బిజెపి సీనియర్ నేత గంగిశెట్టి రాజు అన్నారు. సోమవారం స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత గంగిశెట్టి రాజు విలేకరులతో మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్లో ప్రజలు బిజెపికి అఖండ మెజారిటీ కట్టబెట్టారని, అస్సాం లోను తిరిగి అధికారంలోకి వచ్చిందని, పుదుచ్చేరిలోనూ అధికారం చేజిక్కించుకుందని, తమిళనాడులోని కీలకంగా వ్యవహరించబోతుందని అన్నారు. గతంలో కంటే బిజెపికి ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందన్నారు. వెస్ట్ బెంగాల్లో.. మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించిందని.. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగింది అని అన్నారు. ప్రజలు ఆలస్యంగా నైనా గుర్తించి బిజెపికి పట్టం కట్టారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశభద్రతకు బిజెపి ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరుగుతున్నప్పటికీ మన దేశం ప్రశాంతంగా ఉందని అన్నారు. మరోవైపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లోనూ బిజెపి ప్రభుత్వం ముందుందని, రాబోయే కాలంలో తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని స్పష్టం చేశారు.




# విధుల్లో చేరని మున్సిపల్ కమిషనర్ కిషన్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 4 :** హుజురాబాద్ కొత్త మున్సిపల్ కమిషనర్ గా పోస్టింగ్ పొందిన బి కిషన్ ఇంకా విధుల్లో చేరలేదు. ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడి నాలుగు రోజులు అయినప్పటికీ ఆయన విధుల్లో చేరకపోవడం చర్చనీయాంశం అయింది. దీంతోపాటు పాత మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్ కూడా ఇంకా విధుల నుండి రిలీవ్ కాలేదు. బి కిషన్ సెక్రటేరియట్లో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయన విధుల్లో చేరుతారా లేక ప్రస్తుతమున్న కమిషనరే కొనసాగుతారా అన్నది తెలియాల్సి ఉంది.